క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి సర్పంచ్ విరాళం

సంతబొమ్మాళి: మరువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి కుమార్తె మోక్షశ్రీ పుట్టిన రోజు సందర్భంగా రెడ్డిక మరువాడలోని లక్ష్మీనరసింహ స్వామి సింహద్వార నిర్మాణానికి రూ. 21 వేలు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. గ్రామ పెద్దలు సాడి పాపారావు, తిప్పాన వసంతరెడ్డి పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

వజ్రపుకొత్తూరు రూరల్: వేసవిలో వడదెబ్బకు గురికాకుండా అందరూ జాగ్రత్త వహించాలని వైద్యఆరోగ్య సిబ్బంది సూచించారు. పెద్దబొడ్డపాడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సోమవారం పర్యటించి వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించారు. వడదెబ్బ లక్షణాలు, వాటి నివారణ పద్ధతులను వివరించారు. వైద్య సిబ్బంది హరిక్రిష్ణ, టి.చిన్నమ్మి, బి.తేజేశ్వరి ఉన్నారు.

అభివృద్ధి ప్రణాళికతో ప్రయోజనం


సమావేశంలో పాల్గొన్న అధికారులు, కార్యదర్శులు

కవిటి: గ్రామ పంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళికలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని డీపీఆర్‌సీ రిసోర్స్‌పర్సన్ పి.ఆనందరావు అన్నారు. ఈవోపీఆర్డీ శివాజీపాణిగ్రాహి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన జాబితాలో లోపాలను సవరించి నిబంధనల మేరకు వేలిడేషన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. జిల్లాస్థాయిలో ఉన్నతాధికారుల ఆమోదం తర్వాత ఆయా పంచాయతీల్లో జాబితాలో వేలిడేషన్‌కు అర్హత పొందిన పనులు ప్రాధాన్యతాక్రమంలో చేపట్టేందుకు వీలుకలుగుతుందన్నారు.

టీడీపీ ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్!


ప్రచారంలో పాల్గొన్న ఫీల్డ్‌అసిస్టెంట్ రవికుమార్ (సర్కిల్‌లోఉన్న వ్యక్తి)

నందిగాం: ఇటీవల టెక్కలిలో టీడీపీ నాయకులు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నందిగాం మండలం పెద్దలవునిపల్లికి చెందిన క్షేత్ర సహాయకుడు పాలవలస రవికుమార్ పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పార్టీల ప్రచారంలో ఉపాధిహామీ పథకం ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన కూడదనే నిబంధన ఉన్నప్పటికీ పట్టించుకోకుండా రవికుమార్ ప్రచారంలో పాల్గొనడం చర్చనీయంశమైంది. దీనిపై వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

సద్గురు బోధనలే జగద్రక్ష


ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తున్న స్వామీజీలు

ఇచ్ఛాపురం రూరల్: మహనీయులు సద్గురు బోధనలే జగద్రక్ష అని ఒడిశా పూరీ పుణ్య క్షేత్రానికి చెందిన స్వామీజీలు సదానంద మహరాజ్, సత్య ప్రజ్ఞానంద మహరాజ్‌లు అన్నారు. ఈదుపురంలోని కంద్రావార్డులో సోమవారం జరిగిన పూజ్యశ్రీ ఠాకూర్ అభిరామ్ పరమహంస దేవ్ ప్రథమ వార్షికోత్సవానిక ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక మహాసభలో స్వామీజీలు మాట్లాడుతూ అజ్ఞానమనే అంధకారం నుంచి మనిషి బయటపడాలంటే గురువు అనే సాధనాన్ని అనుసరించాలని, తద్వారా లోకజ్ఞానాన్ని పొందవచ్చని అన్నారు. ఆంధ్రా, ఒడిశా ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నాయకులు అన్నారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. ప్రచారానికి వెళ్లిన నాయకులకు ప్రజలు అపూర్వస్వాగతం పలికి మద్దతు ప్రకటించారు.

● ఎన్నికల ప్రచారంలో నాయకులు


పలాస: మండుటెండలో ప్రచారం చేస్తున్న మంత్రి అప్పలరాజు

పలాస: పలాస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మూడో రోజైన సోమవారం ఉద్దానం గ్రామాల్లో మండుటెండలో ఇంటింటా ప్రచారం చేశారు. ఆయనకు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పట్టారు. మహిళలు హారతులు పట్టి నుదుట కుంకుమ తిలకం దిద్ది ఆశీర్వాదాలు అందజేశారు. మామిడిపల్లి గ్రామం నుంచి ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన గ్రామ దేవత చింతల పోలమ్మ గుడిలో పూజలు చేశారు. బొడ్డపాడు కాలనీ, బొడ్డపాడుక, మాకన్నపల్లి, చిన్నమాకన్నపల్లి, గొల్లమాకన్నపల్లి, నీలావతి, పెద్దనీలావతి, కొబ్బరిచెట్లూరు, రంగోయి గ్రామాల్లో ప్రచారం చేశారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ నాయకులు పైల చిట్టిబాబు, ఉంగ సాయిక్రిష్ణ, దువ్వాడ రవి, మాజీ ఎంపీపీ కొయ్య శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు, ఎం.ఎస్.మూర్తి, మద్దిల పాపారావు, తామాడ మధన్, చింతాడ మాధవరావు, ఉప్పరపల్లి ఉదయకుమార్, సైని దేశయ్య, జినగ సీతారాం, ఉద్దానం గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం రూరల్: అరకబద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు


టెక్కలి: తలగాంలో ప్రచారం చేస్తున్న నాయకులు

టెక్కలి: టెక్కలి మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నారు. తలగాం, తేలినీలాపురం పంచాయతీల్లో ఇంటింటి ప్రచారం చేసి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, సర్పంచ్ పి.లక్ష్మి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, నాయకులు హెచ్.వెంకటేశ్వరరావు, పి.చంద్రశేఖర్, బి.ఢిల్లేశ్వరరావు, పి.వైకుంఠరావు, డి.కూర్మారావు, కె.సూర్యం, బి.విశ్వనాథం, సీహెచ్ జీవన్, బాలకృష్ణ, బి.రాజేష్ ఉన్నారు.

కంచిలి: త్వరలో జరగనున్న ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టాలని ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ కోరారు. కుత్తుం, మండపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఉపాధి పనులు జరుగుతున్న చోటకు వెళ్లి వేతనదారులతో మాట్లాడి ఓటును అభ్యర్థించారు. స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, దుర్గాసి ధర్మారావు, స్థానిక నేతలు మాదిన ధనుంజయ, అనాది దొళాయి, గంగాధర్ సాహు, కీలు సత్యం ఉన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా సంక్షేమాభివృద్ధికే పట్టం కట్టాలని ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ కోరారు. అరకబద్ర, శాసనాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేయించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నూతనపాటి బాబూరావు, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, సంతోష్ మండలా, నీలాపు సారధిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సాడి కాంచన, పిట్ట హేమలత, ఆశి మందాకిని, నీలాపు జగదీష్, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమ్, రంగాల కృష్ణారెడ్డి, మంగి హేమమ్మ, ఆశి కృష్ణారెడ్డి, రంగాల పుణ్యవాసులు, కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, తిప్పన నాగరాజు, జోగల దిలీప్, బాకి లక్ష్మీనారాయణ, ఇసురు యాదవరెడ్డి, కాళ్ల నారాయణ, పటాన నాగేశ్వరరావు, గానాల చిరంజీవి పాల్గొన్నారు.


కంచిలి: మండపల్లిలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న పిరియా విజయ


టెక్కలి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని టెక్కలి పెద్దబ్రాహ్మణవీధిలో ప్రచారం చేస్తున్న, దువ్వాడ శ్రీనివాస్

సోంపేట: ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ఇచ్ఛాపురం అభ్యర్థిని పిరియా విజయ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోదతో కలిసి ఇంటింట ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్ నగిరి ప్రభావతి, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఎంపీటీసీ సభ్యులు పాడుగు కామేష్, నీతివైశ్యరాజ్, సర్తు జానకీ, బొమ్మిడి ధర్మరాజు, పార్టీ నాయకులు మాస్టీల మంజు, కొంచాడ నెహ్రూ, జక్కం ఉదయ్‌కుమార్, నల్లన శ్రీను ఉన్నారు.

కూటమిని తరిమికొడదాం

టెక్కలి: స్వార్థం కోసం కూటమిగా మారిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను తరిమికొట్టాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. టెక్కలి మేజర్ పంచాయతీ లోని పెద్దబ్రాహ్మణవీధి, రజకవీధి, మండాపొలం కాలనీలో పలు వీధుల్లో ఎన్నికల ప్రచారాన్ని చేశా రు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనతో పాటు ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించా లని కోరారు. సర్పంచ్ జి.సుజాత, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, ఎంపీటీసీలు పి.హేమలత, వి.శ్రీధర్‌రెడ్డి, నాయకులు చింతాడ గణపతి, నర్సింగ్ సాబతో, పింకి ప్రధానో, శివ పట్నాయక్, పి.రమణబాబు, ధవళ రమేష్, పి.చంటి, ధవళ కృష్ణ, ఎన్.శంకర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, టి.ఆదినారాయణరెడ్డి, బి.తులసీరావు, బి.ధనుంజయ్, కె.సూర్యం, వి.అశోక్, ఎన్.సోమేష్, బి.కార్తీక్, ఆర్. కృష్ణారావు, బి.గోపాల్, యు.శంకర్, మురళీరెడ్డి, ఎస్.ఉగాదిరావు, బి.విశ్వనాథం, బాలకృష్ణ, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు ఉన్నారు.

వలంటీర్ల రాజీనామా


ఇచ్ఛా పురం రూరల్: ఎంపీడీవో రాజేంద్రప్రసాద్‌కు రాజీనామా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: స్వచ్ఛంద సేవకులైన గ్రామ వలంటీర్లపై టీడీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాజీనామాలు కొనసాగుతున్నాయి. టెక్కలి మండలం తలగాం గ్రామ సచివాలయం పరిధిలో గ్రామ వలంటీర్లు సోమవారం తమ విధులకు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. తమకు ప్రత్యేక గుర్తింపునిచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి సైనికుల్లా పనిచేస్తామని పేర్కొన్నారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించే విధంగా ప్రచారాలు చేస్తామని వెల్లడించారు.

వజ్రపుకొత్తూరు రూరల్/వజ్రపుకొత్తూరు: అక్కుపల్లి గ్రామ సచివాలయంలో పరిధిలో సేవలు అందిస్తున్న 13 మంది వలంటీర్‌లు, పల్లివూరు గ్రామ సచివాలయానికి చెందిన 15మంది వలంటీర్‌లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలానికి చెందిన 132 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలతో మనస్తాపం చెంది తమ విధులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎంపీడీవో వై.వి.రాజేంద్రప్రసాద్‌కు తమ రాజీ నామా పత్రాలను సోమవారం అందజేశారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 15వ వార్డు సచివాలయం పరిధి 30వవార్డు ఉదయపురం ప్రాంతానికి చెందిన 12 మంది వార్డు వలంటీర్లు రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను వార్డు సచివాలయ అడ్మిన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్‌కు అందజేశారు.

ఇచ్ఛాపురం: పురపాలకసంఘం పరిధికి చెందిన 23 మంది వార్డు వలంటీర్లు రాజీనామా చేశారు. కమిషనర్ ఎన్.రమేష్‌కి రాజీనామా పత్రాలను అందజేశారు. చంద్రబాబు చర్యలతో మనస్తాపంతో రాజీనామాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు


ఇచ్ఛాపురం: రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌కి అందజేస్తున్న వలంటీర్లు

కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురం సచివాలయం పరిధిలో 22 మంది, ఎలమంచిలిలో 16 మంది, పెద్దబమ్మిడిలో 12 వలంటీర్లు రాజీనామా చేశారు. టీడీపీ, జనసేన పార్టీ నాయకుల తీరుతోనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

కవిటి: కవిటి-1, కవిటి-2, కవిటి-3 సచివాలయాలకు చెందిన 49 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా పత్రాలు సమర్పించారు. ఈ మేరకు మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో వారు తమ తదుపరి కార్యాచరణపై చర్చించిన అనంతరం రాజీనామా పత్రాల్ని ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డికి అందజేశారు.

తేనెటీగల దాడిలో వ్యక్తికి గాయాలు

టెక్కలి రూరల్: తేనెటీగల దాడిలో వ్యక్తి గాయపడ్డాడు. టెక్కలికి చాకలవీధికి బి.సూర్యనారాయణ మేకల గ్రాసం కోసం టెక్కలి చేరివీధి సమీపంలో చెట్టు కొమ్మలు కోస్తున్నారు. కొమ్మలకు ఉన్న తేనె పట్టు కదలి ఈగలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతన్ని టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా వివేకానంద


వివేకానంద

టెక్కలి: టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా దివ్వల వివేకానంద ఏడో సారి ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా కార్యదర్శిగా సంపతిరావు దివాకర్, ఉపాధ్యక్షునిగా దాడి ధర్మారావు, సహ కార్యద ర్శిగా మామిడి షాలినిగాయత్రీ ఎన్నికయ్యారు. పి.మధుబాబు, ఎ.రాజేష్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. సీనియర్ న్యాయవాదులు డి.రాజేశ్వరరావు, కె.వెంకట్రావు, పి.బాబూరావు, పి.అజయ్‌కుమార్, బి.గౌరీపతి, పి.సాయిరాజు, పి.ఆనంద్, ఎం.గోవింద్, పి.బాలకృష్ణ, ఎ.వైకుంఠరావు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

టెక్కలి: సినీ హీరో అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఆయా అభిమానులు సోమవారం పట్టణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.వెంకటరమణ, శివ, శ్రీను, కోదండ, రాజేష్ ఉన్నారు.

సీతాపురంలో పంచాంగ శ్రవణం

వజ్రపుకొత్తూరు రూరల్: సీతాపురం గ్రామంలో ఉగాది కొత్త అమావాస్యను సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామాలయంలో సోమవారం పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా తెలుగు కొత్త సంవత్సరాది శ్రీక్రోధి నామ సంవత్సరంలో జరగబోయే జాతక రాశి ఫలాలు పురోహితులు వివరించారు. జాతక దోషాలు, పరిహారాలను చెప్పారు.

నేడు గ్రామదేవత ఆలయంలో వేడుకలు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం మంగళవారం ఉగాది వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ చేస్తామన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి!

ఇచ్ఛాపురం: పట్టణానికి చెందిన యువకుడు యాదం గిరి (27) గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో వెదరు కర్రల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరి సోమవారం స్నానం కోసం బాహుదా నదికి వెళ్లాడు. స్నానం ముగించుకుని ఇంటికి వచ్చేందుకు సిద్ధమవుతుండగా కింద పడిపోయాడు. అక్కడ ఉన్నవారు వెంటనే స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అప్పటికే గిరి మృతిచెందినట్లు ధ్రువీకరించారు.

ఓటు హక్కుపై అవగాహన

కాశీబుగ్గ: ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వక్తలు అన్నారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో కళాశాల నుంచి పట్టణంలోని జీడిపిక్కల జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. పలాస తహసీల్దార్ ఎస్.ఎస్.వి.ఎస్.నాయుడు, ఎలక్షన్ డీటీ కె.సంతోష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ పి.మధు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: ఓటే బలమైన ఆయుధమని.. దానిని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని వెలుగు ఏపీఎం జి. శ్రీనివాసరావు అన్నారు. ఎస్వీఈఈపీ కార్యక్రమంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేవునల్తాడ, ఉద్దానం రామక్రిష్ణాపురం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. సీసీ ఐ.ధనలక్ష్మి, వెలుగు సీఎఫ్‌లు నూకమ్మ, ఉమా పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఓటును వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని సీసీ డి.లక్ష్మి అన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో ఈదుపురం, తిప్పనపుట్టుగ గ్రామాల్లో ఓటుహక్కుపై స్వయం సహాయక సంఘాలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీవోఏ సవిత బెహరా పాల్గొన్నారు.


కాశీబుగ్గ: మానవహారంలో విద్యార్థులు, అధ్యాపకులు

వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక


సోంపేట: పార్టీలోకి ఆహ్వానిస్తున్న పిరియా విజయ


కాశీబుగ్గ: పార్టీలో చేరిన వారితో మంత్రి అప్పలరాజు తదితరులు

సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీకి చెందిన 15 టీడీపీ సానుభూతి కుటుంబాలు వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ సమక్షంలో సోమవారం చేరారు. పట్టణానికి చెందిన పండి సింహాచలం, పొందూరు పెద్ద కృష్ణారావు, కుత్తుం చిన్నారావు, రెల్ల కుమార్, ఆబోతు అయోధ్యరావు, కొవ్వూరు వైకుంఠరావు, దండాసి సావిత్రి, తుంగాన రాజ్యలక్ష్మి, తామాడ తిరుపతి, తామాడ చౌదరి, లొట్ల శ్రీకాంత్, తెలుకుల జగదీష్, తెలుకుల చిన్ను, గేదెల చిరంజీవులు, సాయి, తదితర కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరికి పిరియా విజయ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్ నగిరి ప్రభావతి, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన పలువురు టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మల్లా రవికుమార్ ఆధ్వర్యంలో మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.